తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 28 మార్చి 2024
పేజీలు : 08
Follow :

### ఎన్నికల నియమావళి అమలులో

# ప్రజలు, మీడియా సహకరించాలి..



**- తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దు**

**- అన్ని శాఖల అధికారులతో సమన్వయం**

**- సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మే నెలలో నిర్వహించనున్న లోక్ సభ ఎన్నికల నియమావళి అమలుకు ప్రజలు, మీడియా సహకరించాలని సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే కోరారు.ఎన్నికల నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గూర్చి బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా ది మీట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు గాను పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని చెప్పారు.ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు.ఇప్పటి వరకు రెండు కోట్ల రూపాయల విలువగల నగదు, బంగారం, వెండి సీజ్ చేశామని, అన్ని రకాలుగా అనుమతులు ఉన్న వాటిని వెంటనే రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళి అమలులో తీసుకోవాల్సిన విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టీ టీములు నిరంతరం నిఘా పెట్టాయని వెల్లడించారు. తప్పుడు సమాచారాన్ని పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో సోషల్ మీడియాలో, వాట్సాప్ లలో ప్రచారం, ప్రసారం చేయవద్దని కోరారు.పాత సమాచారాన్ని కొత్తదిగా చూపిస్తూ వ్యక్తులను, వ్యవస్థలను కించపరిచే విధంగా అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, సోషల్ మీడియాలో పోస్టులకు గ్రూపు అడ్మిన్ లు జాగ్రత్తలు వహించాలని, వాట్సాప్ లో తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే గ్రూప్ అడ్మిన్ లను కూడా బాధ్యులను చేస్తామని చెప్పారు.నిరంతరం మీడియా, సోషల్ మీడియాల పై పోలీసు నిఘా ఉంటుందని, తప్పుడు ప్రచారాలకు, ప్రసారాలకు, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే క్రిమినల్ చర్యలకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు.జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మీడియా సెంటర్ కూడా నిర్వహిస్తున్నామని, పెయిడ్ ఆర్టికల్స్ పై కూడా నిఘా ఉందన్నారు.ఏదైనా సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచురణ, ప్రసారం చేయాల్సిన సందర్భం ఉంటే అందుకు కావాల్సిన విషయాలపై సంబంధిత అధికారుల నుంచి వివరణ కూడా తీసుకుంటే బాగుంటుందని సూచించారు. అంతేగాని తప్పుడు సమాచారాన్ని తొందరపడి రిలీజ్ చేసి ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఎస్పీ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ జనర్ధన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## రక్షకభటులు అంటే సరైన అర్ధాన్ని ఇచ్చిన వినయ్, సనై

**- పోలీసులు అంటే దండించడమే కాదు దండం పెట్టించుకోగలరు..**

**- చేసే ప్రతి పనిలో మనకంటూ ఒక గుర్తింపు ఉండాలి..**

మణుగూరు, మార్చి 27 (జనంసాక్షి):
ప్రతి ఒక్కరిలో సిక్స్త్ సెన్స్ అనేది ఉంటుంది కొన్ని సందర్భాల్లో ఒక అడుగు ముందుకు వేయటం వల్ల ఎన్నో అద్భుతాలు జరుగుతాయనీ డీఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మణుగూరు సబ్ డివిజన్ కార్యాలయంలో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలు కాపాడిన టిఎస్పి కానిస్టేబుల్ వినయ్, సనై కు, డిఎస్పి రవీందర్ రెడ్డి, సీఐ సతీష్ కుమార్ చేతుల మీదుగా నగదు రికార్డు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనం చేస్తున్న పనిలో ఒక ప్రత్యేకత ఉండాలి. నలుగురు శభాష్ అనేలా నలుగురిలో ఒక్కరిలా గుర్తింపు ఉన్నప్పుడే మన జీవితానికి సార్ధకత ఏర్పడుతోంది అన్నారు. రక్షక భటులు అంటే సరైన అర్ధాన్ని మా సిబ్బంది చేసి చూపించారు. రోజువారి విధుల్లో భాగంగా మణుగూరు మండలం కొండాయిగూడెం లో హోలీ పండుగ నేపథ్యంలో గోదావరి ప్రాంతంలో నదిలో స్నానానికి వెళ్లి మునిగిపోతున్న ముగ్గురు వ్యక్తులను తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా. వారి ప్రాణాలు కాపాడారు అన్నారు. పోలీసులు తప్పు చేస్తే దండించడమే కాదు తప్పుదారి పడుతున్న వారికి తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టగలరని నిరూపించారు..

## ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి..

**- రాష్ట్ర లేబర్ కమీషనర్, జాయింట్ కమీషనర్లకు ఛాలెంజ్ లెటర్లు అందించిన యూనియన్ల నాయకులు..**



బూర్గుంపహాడ్ మార్చి 27 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గుంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పీఎస్పీడీ గుర్తింపు సంఘం (14వ వేతన ఎన్నికలు) ఎన్నికలు నిర్వహించాలని హైదరాబాద్లో రాష్ట్ర లేబర్ కమీషనర్ సునీత, వరంగల్లో జాయింట్ కమీషనర్ రమేష్ బాబులకు బీఆర్టీయూ, సీఐటీయూ, ఐఈయూ యూనియన్ల ఆధ్వర్యంలో బుధవారం ఛాలెంజ్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ల నాయకులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందం ఎన్నికలు 2021 మే 3న జరగ్గా.. గెలిచిన యూనియన్ జూలై 5న రికగ్నిజేషన్ తీసుకోగా 2023 జూలై 5తో రెండేళ్ల గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియడంతో ఎన్నికలు నిర్వహించాలని కమీషనర్ ను కోరారు. గత ఏ వేతన ఒప్పందంలో లేనివిధంగా టీ ఎన్ టి యూ సీ ఆన్ టైం అగ్రిమెంట్ పేరుతో వేతన ఒప్పందాన్ని పూర్తిచేస్తూ ప్రాస్పక్టివ్ వేతనఒప్పందాలకు నాంది పలకడం జరిగిందని, ఫలితంగా వేతన ఒప్పందాలు ఇన్ టైం పిరియడ్ లో జరగకపోతే తర్వాతరావాల్సిన ఏరియర్స్ యాజమాన్యం కార్మికులకు చెల్లించదని, దీనివల్ల కార్మికులు నష్టపోతారని గుర్తుచేశారు. రూ.15వేలు తగ్గకుండా ప్యాకేజీ ఇస్తామని కార్మికులను నమ్మించి మోసం చేశారని, ఒక్క మ్యాన్ పవర్ ను కూడా నష్టపర్చమని 128 మ్యాన్ పవర్ ను యాజమాన్యానికి తాకట్టు పెట్టారని, ఒకేసారి బదిలీలందరినీ పర్మినెంట్ చేస్తామని వారి ఓట్లను దండుకుని నామమాత్రపు పర్మినెంట్ పాలసీని తీశారని, ఎంప్లాయిస్ క్వార్టర్స్ కన్స్ట్రక్షన్ 2022లో 2వ ఫేజ్, 2023లో మూడవ ఫేజ్, 2024లో నాల్గవ ఫేజ్ను ప్రారంభించాల్సి ఉండగా తట్టెడు మట్టి కూడా తీయలేని అసమర్ధ చేతకాని కార్మికసంఘమని, రూ.200 తగ్గకుండా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని చెప్పి మోసం చేశారని ఆ వినతిలో పేర్కొన్నారు. ఈ క్రమంలో కార్మికుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని త్వరలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆయా సంఘాలనాయకులు వినతిలో కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బీఆర్టీయూ, సీఐటీయూ, ఐఈయూ యూనియన్నాయకులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

బూర్గంపహాడ్ మార్చి 27 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మడకం భద్రయ్య -లక్ష్మి దంపతుల కుమార్తె రాణి ప్రథానం వేడుకలో పాల్గొని కాబోయే పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

- పుట్టినరోజు వేడుకలో...

బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టినగర్ ఉప్పుసాక గ్రామంలో పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు యడమ రామారావు - మంగమ్మ దంపతుల మనువరాలు ప్రిన్సీ పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

- వివాహ వేడుకలో...

బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గాదె రామకోటిరెడ్డి -సునీత దంపతుల కుమార్తె ఆయుష్ రెడ్డి -ప్రసాద్ రెడ్డి వివాహ వేడుకలో



పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్రెడ్డి, లక్ష్మీపురం ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- రూ. 25 వేలు అందజేసిన లారీ డ్రైవర్లు..**

బూర్గంపహాడ్ మార్చి 27 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గుంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన బిల్లా రాంబాబు (35) ఇటీవల మృతి చెందగా వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని వారి కుటుంబానికి 25వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని లారీ డ్రైవర్లు అందజేశారు. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు మొదటి అమ్మాయి సరిష్మ 9వ తరగతి, రెండవ అమ్మాయి హరిణి 6వ తరగతి చదువుతున్నారు. వీరిది చాలా నిరుపేద కుటుంబం అయినప్పటికీ దేవుడిచ్చిన కాళ్లు, రెక్కలను ఆయుదంగా మలుచుకొని లారీడ్రైవర్ గా జీవనోపాధి సాగిస్తూ భార్య, పిల్లల ఆలనా పాలన చూసుకునేవాడు. విధి ఈ కుటుంబాన్ని ఉరితాడు రూపంలో చిన్నాభిన్నం చేసింది. కొంతకాలంగా కుటుంబంలో తరచుగా కుటుంబ కలహాలతో బలవన్మరణానికి పాల్పడి అనంత లోకానికి వెళ్లిపోయాడు. ఈ మరణ వార్త తెలుసుకున్న లారీ డ్రైవర్లు చేయి చేయి కలిపి వారికి వచ్చే నెల వారి జీతంలో నుంచి కొంతమంది 25 వేల రూపాయల నగదును కూడబెట్టి మృతుని కుమార్తెకు ఆర్థికంగా సహాయం చేసి డ్రైవర్ల ఐక్యతను చాటారు. బాధిత కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి




నేరేడుచర్ల (జనంసాక్షి) :పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని బీసీ విద్యార్థి సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కొమర్రాజు వెంకట్ కోరారు. బుధవారం ఆయన నేరేడు చర్లలో విలేకరులతో మాట్లాడుతూ టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందన్నారు.గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200 , 2 పేపర్లు రాస్తే రూ.300 ఫీజు ఉండేది. ఇప్పుడు ఒక పేపర్ కి రూ.1000 రూపాయలు, రెండు పేపర్లు రాస్తే రూ.2000 రూపాయల ఫీజు పెట్టడం సరికాదని, ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షలు ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల హామీకి విరుద్ధంగా ఫీజులు అధికంగా పెంచారని అన్నారు.లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు టెట్ పరీక్షకు సిద్ధమవుతున్నారని, వారికి ఫీజులు భారం కాకుండా చూడాలని కోరారు. ఇప్పటికే నిరుద్యోగులు ఆర్థికభారంతో ఉన్నారన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా,పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**మేళ్లచెరువు మండలం (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని మైహోమ్ సిమెంట్ సమీపంలో ని ఫ్లై ఓవర్ దగ్గర నిషేధిత గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో స్థానిక ఎస్సై పరమేష్ తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకోగ గంజాయి అమ్ముతున్న వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించడంతో ఎస్సై చాక చక్యంగా వ్యవహరించిన వ్యక్తి ని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద పాలితిన్ కవర్ లో 200గ్రాముల గంజాయి దొరికింది. ఎస్సై పూర్తి స్థాయిలో విచారించగా నిందితుడు తన పేరు గోల్డెన్ కుమార్ అని అతను బీహార్ రాష్ట్రానికి చెందిన వాడిగా పోలీసుల ముందు ఒప్పుకున్నాడు.గోల్డెన్ కుమార్ గత రెండు నెలలుగా మైహోమ్ సంస్థలో కూలిగా పనిచేస్తున్నాడు.నిందితుడిపై ఎన్ డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ రజిత రెడ్డి తెలిపారు.గంజాయి విక్రేతను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై పరమేష్, సిబ్బందిని సిఐ రజిత రెడ్డి అభినందించారు

# సూర్యం సేవలు చిరస్మరణీయం..

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..



బూర్గంపహాడ్ మార్చి 27 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర ఉమ్మడి పంచాయతీలో సర్పంచ్ గా పనిచేసిన తేజావత్ సూర్యం సేవలు చిరస్మరణీయమని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యం సంస్మరణ సభకు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఉమ్మడి పంచాయతీలో ప్రజలకు సూర్యం అందించిన సేవలను కొనియాడారు. ఇలాంటి నేత మళ్లీ రారని గుర్తుచేశారు. అనంతరం కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, సేవాలాల్, భూక్యా ఆనందరావు, భూక్యా సుగుణ, తేజావత్ పున్నా, తేజావత్ భాస్కరరావు, మాలోతు లింగ్యా, వైఎఫ్ సీఎస్ నిర్వాహకులు తేజావత్ జానకిరామ్, భూక్యా కృష్ణ, తేజావత్ గాంధీ, భూక్యా చంద్రశేఖర్, తేజావత్ చందర్రావు, తేజావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి...

పెన్ పహాడ్ మార్చి27 (జనం సాక్షి)
గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి అప్పారావు అన్నారు. బుధవారం సింగిరెడ్డిపాలెం గ్రామాల్లో పర్యటించి గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని గ్రామ కార్యదర్శులను అడిగి తెలుసుకొని ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ విధంగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీరాములు మండలంలోని అన్నారం పొట్లపహడ్ అనంతరం గ్రామాలు మంచినీటి సమస్యపై కార్యదర్శులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్,వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన**

**వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ సభ్యులను అభినందించిన ప్రయాణికులు**

**ప్రయాణికులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగ పరచుకోవాలి**

**ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు**



దేవరకొండ, మార్చి 27 జనంసాక్షి
దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో వాసవి క్లబ్,వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో మెగా చలి వేంద్రాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ ప్రారంభించారు.
ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా బిక్షమయ్య మాట్లాడుతూ వేసవి కాల దృశ్య ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారనే దృక్పథంతో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సహకారంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు మాట్లాడుతూ పాదాచార్యులు, వాహనదారులు,తదితర ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య, వాసవి క్లబ్ సెక్రటరీ అతుకూరి అంజనేయులు, కోశాధికారి కండే సత్యం, అర్ధం రమేష్, లకుమారపు మల్లయ్య,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా జోన్ చైర్ పర్సన్ అలంపల్లి పద్మ, వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు తొనుకునూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

## సహకర బ్యాంక్ సేవలను ఉపయోగించు కోవాలి..



మేళ్లచెరువు **(జనంసాక్షి):**
సహకార బ్యాంకు ల ద్వారా రైతుల తో వివిధ వర్గాల వారికి అందిస్తున్న సేవల ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి అని మెల్లచెర్వు సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ సంగటి సతీష్ అన్నారు. బుధవారంరేవూరు, రామాపురం, దొండపాడు, చింతలపాలెంగ్రామాలలో సహకార బ్యాంకు మేల్లచెర్వు శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సేవల పై అవగాహన కల్పించారు.. బ్యాంక్ ద్వారా వ్యవసాయ అనుబంధ రుణాల తో పాటు గోల్డ్ లోన్స్, ఫిక్స్ డ్ డిపాజిట్లు, లాకర్ సదుపాయం కలిపిస్తునట్లు ఆయన అన్నారు.. అదే విధంగా బిజినెస్ లోన్స్, రైతు పిల్లలు విదేశాల లో విద్యను అభ్యసించేదుకు వేగంగా రుణాలు అందిస్తు నట్లు పేర్కొన్నారు... సహకార బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ఉమ్మడి మేలచేర్వు మండల ప్రజలు ఉపయోగించు కోవాలి అని అన్నారు... ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ అబ్దుల్ రఫి , వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు..

## గుండెగోని మైసయ్య 25వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు





నల్గొండటౌన్, మార్చి 27(జనంసాక్షి)
గుండెగోని మైసయ్య గౌడ్ 25 వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం బజారు వద్ద గల వారి విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం బిజెపి జిల్లా కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర నాయకులు గుండెగోని భరత్, శ్రీను, నాగయ్య మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గార్లపాటి జితేంద్ర కుమార్, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, నూకల వెంకట నారాయణ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్,రాష్ట్ర నాయకులు చింతా ముత్యాలరావు, నిమ్మల రాజశేఖర్ రెడ్డి, పోతేపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, పోతేపాక లింగస్వామి, ఉపాధ్యక్షులు దర్శనం వేణు,మిరియాల వెంకటేశం, మండల వెంకన్న, జిల్లా కోషాదికారి పకీరు మోహన్ రెడ్డి,జిల్లా కార్యదర్శిలు కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ, కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు రావిరాల వెంకట్ ,గుర్రం వెంకన్న,గడ్డం మహేష్, సిద్ధు,యువమోర్చా నాయకులు రేపల్లె కిరణ్, ముంత సైదులు, దుబ్బాక సాయి, గుండ్లపల్లి శాంతి స్వరూప్, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, నల్లగొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, కనగల్ మండల అధ్యక్షుడు పులకరం బిక్షం, తీరందాసు కనకయ్య, రావెల్లి కాశమ్మ,నేవర్సు నీరజ ,తార, భవాని మరియు అభిమానులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాశీ ఆర్యవైశ్య అన్నదాన సత్రం జాయింట్ సెక్రటరీగా ఈగ దయాకర్ గుప్తా

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): కాశీ విశ్వేశ్వర స్వామి ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న దాన సత్రం,వారణాసి కమిటీ జాయింట్ సెక్రటరీగా సూర్యాపేటకు ఈగా దయాకర్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నియామక పత్రం అందుకున్నారు.పవిత్ర పుణ్య క్షేత్రం కాశీలో భక్తుల సౌకర్యార్థం బుధవారం వారణాసి గురుభాగ్ లో నూతనంగా శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న దాన సత్రంను పౌండర్, చైర్మన్ రత్న కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా కాశీలో వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు ఈగ దయకర్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.అన్నదాన సత్రం ట్రస్ట్ కు తన వంతు సేవా, సహకారం అందిస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో నియమించిన చైర్మన్ రత్న కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.





## ఓటు హక్కు మన వజ్రఆయుధం అందరూ వినియోగించుకోవాలి ప్రధానోపాధ్యాయులు డీ స్వామి

**ఆత్మకూర్(ఎం) మార్చి 27 (జనంసాక్షి)**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ స్వామి అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సెంటర్లో విద్యార్థులచే ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆదర్శ పాఠశాల చైర్మన్ చాడ లక్ష్మి మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ ఓటు హక్కు అందరికి కల్పించారు ఓటు హక్కు మన వజ్రఆయుధం లాంటిది అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశంగోపాల్ రెడ్డిని పరామర్శించిన పలువురు ప్రముఖులు

కొండమల్లేపల్లి మార్చి 27 జనం సాక్షి :
గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పాశం గోపాల్ రెడ్డి కాలు సర్జరీ తో విరామం తీసుకుంటున్నారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్, మునుకుంట్ల రాజశేఖర్ రెడ్డి లతో పాటు పలువురు ప్రముఖులు బుధవారం హైదరాబాద్ లోని తమ స్వగృహంలో పాశం గోపాల్ రెడ్డి కలిసి పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ పాశం గోపాల్ రెడ్డి గుర్రంపోడు మండల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు బిఆర్ఎస్ పార్టీ కోసం విధేయతతో పనిచేసి బిఆర్ఎస్ పార్టీని ముందుండి నడిపారని ఎంతో కీలకమైన పార్లమెంట్ ఎన్నికల సమయం లో పాశం గోపాల్ రెడ్డి ఇంటికే పరిమితం కావడం బాధాకరమని వారు త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాక్షేత్రంలో ప్రజలకు వారి విలువైన సేవలను అందించాలని వారు ఆకాంక్షించారు.

# ఏప్రిల్ 9 నుండి 17 వరకు శ్రీరామనవమి వేడుకలు

## వేదాంత భజన మందిరంలో పసుపు కొట్టిన మహిళలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లోగల శ్రీ వేదాంత భజన మందిరంలోని సీతారామ చంద్ర స్వామి వారి సన్నిధిలో ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 17 వరకు జరిగే సీతారామ కళ్యాణ వసంత నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ప్రారంభ సూచికగా బుధవారం మహిళ



భక్తులచే పసుపు కొట్టించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉగాదికి ముందు భక్తులు తెచ్చిన పసుపు కొమ్ములు స్వామివారి సన్నిధిలో కొట్టి అట్టి పసుపును శ్రీరామ నవమి వేడుకల్లో ఉపయోగించనున్నట్లు తెలిపారు. అంతకుముందు సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కంకణ ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పసుపు దుస్తులు ధరించి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఉప్పల లలిత ఆనంద్, మందిర ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు వీరవెల్లి రామమూర్తి, పాల్వాయి రవీందర్, సోమ సుమన్, శీలా శంకర్, యామ శ్రీనివాసులు ,రాచర్ల ప్రేమలత, నకరికంటి హైమావతి, సోమ శోభ, కొత్తూరు స్వాతి, దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన

## ఐఎంఏ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జర్నలిస్టులపై ఐఎంఏ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట



నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులను ఐఎంఏ వారు నల్ల గొర్రెలతో పోల్చడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే వారి మాటలను ఉపసంహరించుకొని జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్. లతకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీమా.. జీవితానికి ధీమా

## ఆర్థిక అవసరాలకు అనుగుణంగా బీమాను ఎంచుకోవాలి -ఓరియంటల్ ఇన్సూరెన్స్ సూర్యాపేట బీఎం అనురాధ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
బీమా.. జీవితానికి ధీమా అని, ఆర్థిక అవసరాలకు అనుగుణంగా బీమాను ఎంచుకోవాలని ఓరియంటల్ ఇన్సూరెన్స్ సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ ఎస్టీపీ అనురాధ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల కామర్స్




విభాగం అధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2047 సంవత్సరం నాటికి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తికానున్న నేపథ్యంలో భారత దేశంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. జీవితంలో ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు బీమా పాలసీలు అనేక ప్రయోజనాలను అందిస్తాయని అన్నారు. జీవిత బీమాతో పాటు ఆరోగ్య, వాహన, ప్రాపర్టీ, ట్రావెలింగ్ బీమాలను కూడా కలిగి ఉండాలని సూచించారు. వివిధ రకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనేందుకు బీమా పాలసీలను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎం ధరావత్ వినోద్ కుమార్, కామర్స్ లెక్చరర్ చక్రవర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కూలింగ్ వాటర్ ఏర్పాటు చేయటం అభినందనీయం.. డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

కల్లూరు, మార్చి 27(జనం సాక్షి)
మండుతున్న ఎండలను వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల సంక్షేమం కోసం నూతన బస్టాండ్ ప్రాంగణంలో దాత ఆలకుంట నరసింహారావు సౌజన్యంతోకూలింగ్ మినరల్ వాటర్ సౌకర్యం ఏర్పాటు చేయటం అభినందనీయమని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. బుధవారం కల్లూరు నూతనబస్టాండులో వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చల్లని మినరల్ వాటర్ చలివేంద్రమును సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలల పాటు చల్లని మినరల్ వాటర్ అందించేందుకు ముందుకు వచ్చిన దాత ఆళ్లకుంట నరసింహారావు ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. మూడు నెలలపాటు ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి తన సొంత ఖర్చులతో చల్లని మినరల్ వాటర్ అందించడం అభినందనీయమని అన్నారు. కల్లూరు ప్రాంతవాసులు ఆర్టీసీ ఏ కార్యక్రమం చేపట్టిన తన వంతు దాతృత్వాన్ని చాటుకునేందుకు ముందుంటున్నారని ఆమె తెలిపారు. కల్లూరు బస్టాండ్ లో ప్రతి సంవత్సరం ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ అందించడానికి ముందుకు వస్తున్న దాతలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. మూడు నెలల పాటు ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ను అందిస్తున్న దాత ఆలకుంట నరసింహారావును శాలువాతో డిపో మేనేజర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, ఏనుమల రుక్మిణి, ఎనుములరాము, ఉస్మాన్, ధారా రంగ, కిషోర్ దత్తు, దామాల సురేష్, భాగం ప్రభాకర్, నోటి కృష్ణారెడ్డి, బొల్లం రామారావు, బొడ్డు ప్రసాదు, సాంబ శివరావు, ఆర్టీసీ సిబ్బంది కిన్నెర ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు మృతి..

పాలకీడు (జనంసాక్షి):
మండలంలోని రావిపహాడ్ గ్రామ శివారులోని ఫారెస్ట్ లో చెట్టుకు ఉరివేసుకుని జార?ండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. పాలకీడు ఎస్సై లక్ష్మీ నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం జార?ండ్ రాష్ట్రంలోని తెహార్ జిల్లా తోట గ్రామానికి చెందిన సితాన్ భూయాన్ (23) అనే యువకుడు డిడిసిఎల్ ఏజెన్సీలో గత



కొంతకాలంగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆ ఏజెన్సీ వారు డెక్కన్ పరిశ్రమలో కాంట్రాక్టు తీసుకొని కార్మికులను పంపిస్తున్నారు. అందులో భాగంగా సితాన్ భూయాన్ తన సోదరుడు రాజ్ దీప్ కుమార్ బామ్మర్ది నమ్మి బుయాన్ తో కలిసి వచ్చి డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు. సితాన్ భూయాన్ ఇటీవల పెళ్లి కుదిరింది. పెళ్లి తనకు ఇష్టం లేదని మంగళవారం తన సోదరుడు బామ్మర్దికి వివరించాడని పెళ్లి ఇష్టం లేకనే కుటుంబ సభ్యులకు చెప్పలేక మంగళవారం సాయంత్రం బయటికి వెళ్లాడని అతని కోసం అతని సోదరుడు బామ్మర్ది వెతికిన కనిపించలేదు. బుధవారం తెల్లవారుజామున చెట్టుకు వైరు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు బామ్మర్ది సోదరుడు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్నగర్ ఏ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు.

# నల్లగొండ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని కలిసిన దువ్వ శ్రీనివాస్

కొండమల్లేపల్లి మార్చి 27 జనం సాక్షి :
హైదరాబాద్ లోని తమ స్వగృహంలో బుధవారం నల్లగొండ లోక్‌సభ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందలు తెలిపిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త దువ్వ శ్రీనివాస్. ఈ సందర్భంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త దువ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ మా కుటుంబానికి ఆత్మీయులు, మా అభివృద్ధిలో వారి కృషి వెల కట్టలేనిది సదా మాకు ఆదర్శ ప్రాయులు నల్లగొండ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గా కంచర్ల కృష్ణారెడ్డి కి అవకాశం రావడం చాలా సంతోషకరం అన్నారు నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో మంచి పరిచయాలు, పేరు ప్రతిష్టలు, ప్రజలకు సేవ చేసే గుణం, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చి ఎంతోమంది యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వివిధ వ్యాపార రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజలందరి శ్రేయస్సు కోరుకునే ప్రజా నాయకుడు రైతు కుటుంబంలో జన్మించి అంచలంచెలు గా ఎదిగిన నల్లగొండ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కొరకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో



పర్యటించి కంచర్ల కృష్ణారెడ్డి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తానని తెలిపారు.

# భూదాన భూమిని అక్రమంగా దాచేయాలని చూస్తున్నారు

## అక్రమ అరెస్టులకు బయపడం

## గ్రామీణ పేదల సంఘం డిమాండ్



ఖమ్మంటౌన్,మార్చి27(జనంసాక్షి)
పాశవిక దౌర్జన్యాలకు,బలవంతంగా ఇండ్లను సోదా చేస్తూ మట్టిని అక్రమరవాణా చేస్తున్నారని పోలీసులు జరిపిన వికృత చర్యలను గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి జిల్లా శాఖ పోలీసుల ఈ దమనకాండను తీవ్రంగా నిరసిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ జరిగింది.ఖమ్మం పట్టణ శివారులోని వెలుగుమట్లలో సుమారు 62 ఎకరాల 7కుంటల భూదాన భూమి వుంది.ఈ భూములపై గత 15 సంవత్సరా లుగా పేదలు హక్కులు సంపాదించుకుని ఇండ్లు నిర్మించుకోవడానికి పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చుకున్నా,ధర్నాలు చేసినా చివరకు హైకోర్టు సైతం జోక్యం చేసుకున్నా పేదప్రజల న్యాయమైన ఈ సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పేదలకు అరు గ్యారంటీలు అమలు చేసి ఇస్తామని అనునిత్యం ప్రచారం చేసుకునే ప్రభుత్వం సమస్యలను గాలి కొదిలేస్తే...పట్టణ అభివృద్ధికి అనునిత్యం పాటుపడుతున్న ప్రజలే స్వయంగా సంఘం అద్వర్యంలో పోరాడి హక్కులు సంపాదించుకుని ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటుంటే ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన వేజెళ్ల సురేష్ అనే వ్యక్తి ఇచ్చిన నిరాధారమైన పిర్యాదుతో ది:25-03-2024 న సాయంత్రం వేళలో కాలనీలోకి అక్రమంగా చొరబడి ఇళ్లలో దూరి ఇష్టానుసారంగా దౌర్జన్య%శీ%గా మహిళలు స్నానం చేస్తున్నారని చెప్పిన వినకుండా విచక్షణ కోల్పోయి నట్టింట్లోకి వెళ్లి అన్నం గిన్నెలను కూర చట్లను విసిరేస్తూ కాలనీ పేదలను భయబ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేయడంలాంటి పాశవికవిధానాలకు పోలీస్ వ్యవస్థ పాల్పడింది.నిజానికి 31.07కుంటల భూమికి పోలిసు,రెవెన్యూ వారు జోక్యం చేసుకోరాదని హై కోర్ట్ వారి నుండి ఉత్తర్వులు ఇచ్చియున్నది.మిగతా 31.00 ఎకరాల భూమికి స్టేటస్ కో(యధా స్టథం)ఆర్డర్ కొనసాగుతూఉన్నాయని తెలిసి కూడా అధికారపార్టీ అనుచరుల కనుసన్నలలో జరిగిందని కాలనీ ప్రజలు భావిస్తున్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ పేదప్రజల వ్యతిరేక విధానాన్ని గ్రామీణ పేదల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. పేదలపై పోలీసులు జరిపిన పాశవిక దమకాండ హేయమైనది.ప్రభుత్వం వెంటనే ఈ భూములపై హక్కులు పొందిన పేదలందరికీ ఇండ్లస్థలాలోని గృహాలకు కరెంట్ మీటర్,మంచి నీటి కుళాయిలు తక్షణమే ఏర్పాటు చేసి,పోలీసుల దౌర్జన్యాలను,అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని గ్రామీణ పేదల సంఘం డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ యర్రయ్య గారు,ఇండ్ల స్థలాల కమిటీ అధ్యక్షులు కామ్రేడ్ జంగం రాంచందర్, గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ షేక్ అక్తర్ ఉన్నిషా బేగం, దంతోజు సంధ్య,దశరద గంగమ్మ,షేక్ అనీఫా.మహమ్మద్ సహీన తదితరులు పాల్గొని మాట్లాడారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ..



ఖమ్మంటౌన్,మార్చి 27 (జనంసాక్షి)
ఖమ్మం బోస్ బొమ్మ సెంటర్లో ఝాన్సీ అనే మహిళ భర్త కోల్పోయి నాలుగురు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో కిరాయికుంటూ జీవితం కొనసాగిస్తుంది . ఇటీవలే ఆమె ఆరోగ్యం పరిస్థితి కూడా బాగాలేదు అట్టి విషయాన్ని మైత్రి మహిళ సేవ సమితి మరియు సావిత్రి మాత సైన్యం దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఝాన్సీ ని పరామర్శించి నెలకు సరిపోయే నిత్యవసర సరుకులు మరియు బియ్యం , కూరగాయలు అందించి ఆదుకున్నారు . సొంతిల్లు కూడా లేని పరిస్థితి ఆమెది . నలుగురు ఆడపిల్లలు సాదలేక నానా కష్టాలు పడుతూ ఉంటుందని ప్రభుత్వం నుంచి ఏదోరకంగా సహాయం అందించాలని కోరారు . మానవత్వ దృక్పథంతో సహాయం చేసే వారు ఉంటే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మైత్రి మహిళ సేవ సమితి అధ్యక్షురాలు కోర్లపాటి అన్నపూర్ణ వారి బృందం కొప్పుల నాగమణి , పోనెపల్లి నాగమణి , సుందరమ్మ మరియు రంజాన్ బి , సావిత్రి మాత సైన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ఉపేంద్ర బాయి , జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడాల ఝాన్సీ , జిల్లా నాయకురాలు లక్ష్మి , ప్రమీల , ఉష తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో ప్రచారంలో దూసుకుపోతున్న కన్నెబోయిన

ఖమ్మం బ్యూరో,మార్చి277(జనంసాక్షి)



ఖమ్మం: 2024-25 సంవత్సరానికి జరుగుతున్న ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి పోటీ పడుతున్న కన్నెబోయిన నాగేశ్వరరావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ శిష్యుడుగా మంచి పేరు సంపాదించుకున్న కన్నెబోయిన నాగేశ్వరావు అన్ని వర్గాల న్యాయవాదులను కలుపుకొని పోతూ ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ ఆశీస్సులు అండదండలు, ఉండట%శీ%తో పాటు న్యాయవాది వృత్తిలో ఉద్దండులైన ప్రముఖ న్యాయవాదులు ఆశీస్సులు నాగేశ్వరావుకు ఉండటంతో విజయ అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నాగేశ్వరావు న్యాయవాది చదువులో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అనంతరం తన నమ్ముకున్న సిద్ధాంతం కోసం పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయాన్ని అందించే ఉద్దేశంతో న్యాయవాది వృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తున్నారు. ఒకవైపు రైతుగా మరోవైపు న్యాయవాదిగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు న్యాయ సేవలు అందిస్తున్నారు. గురువారం జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో నాగేశ్వరరావు పోటీపడుతున్నారు. గురువారం జగనన్న ఎన్నికల్లో అందరూ  న్యాయవాదులు తన వైపే ఉన్నారని అందరి ఆశీస్సులతో తన విజయం తధ్యమని నాగేశ్వరావు అన్నారు. న్యాయవాదులు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని తనకు అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చేందుకు తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు.

# అప్పారి వెంకటస్వామి సేవలు మరువలేనివి..

## పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి..

## ఏవి స్వామి వర్ధంతి సభలో టీఎస్ యుటిఎఫ్

## ఖమ్మం జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు..

మధిర ఆర్.సి, మార్చి 27(జనంసాక్షి) :ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించి ఉపాధ్యాయుల మదిలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అమరజీవి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి జీవితం ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని టి ఎస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జివి నాగమల్లేశ్వరరావు అన్నారు. టీఎస్ యుటిఎఫ్ కార్యాలయం మధిర నందు బుధవారం ఎర్రుపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఏ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినఏవీఎస్ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ నిజాయితీగా, నిబద్ధతతో, నిస్వార్థంగా అంకితభావం తో మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ ఉద్యమానికి ఏవీఎస్ అందించిన సేవలు మరువలేనివి అన్నారు. నేటి తరం సంఘ నాయకులకు కార్యకర్తలకు ఆయన జీవితం ఆదర్శనీయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ అర్. లక్ష్మణరావు లు మాట్లాడుతూ ఏవీఎస్ బాటలో ఉపాధ్యాయ ఉద్యమం కొనసాగాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను  తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా వారు కోరారు. సభకు హాజరై సందేశం అందించిన వారిలో  టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు, ఏ వినోద రావు, ఇ.వీరయ్య, ఎర్రుపాలెం అధ్యక్షులు బి.నాగరాజు, ఉపాధ్యక్షులు కస్తూరిబాయి, పూర్వ జిల్లా కార్యదర్శి తాళ్లూరి ఆంజనేయులు, నాయకులు మీరాఖాన్లి లు ఉన్నారు. ఈ సమావేశంలో మధిర డివిజన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

చింతపల్లి మార్చి 27(జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలో సాయి రాఘవేంద్ర పంక్షన్ హల్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు ఆకాంక్ష- వాసు లను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముచర్ల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ సలీం, లింగంపల్లి వెంకటయ్య, ఎల్లంకి వెంకటయ్య, కొండూరు పవన్ కుమార్, కాసారపు శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోవింద్ రవికుమార్, గోవింద్ యాదగిరి, కో ఆప్షన్ నెంబర్ జహంగీర్, రాధా కిషన్, గోవింద్ ప్రసాద్, కొప్పుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ హాస్పిటల్ లో అరుదైన ఆపరేషన్

11 ఏళ్ల చిన్నారి కడుపులోంచి వెంట్రుకలు వెలికితీత



ఖమ్మంటౌన్,మార్చి27(జనంసాక్షి)
నగరంలోని పల్స్ ఆసుపత్రిలో పదకొండేళ్ల చిన్నారికి అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. బాలిక కడుపులో నెలల తరబడి పేరుకుపోయి సుమారు 25 సెంటీ మీటర్ల పొడవు, 10 సెంటీ మీటర్ల వెడల్పు తో జీర్ణాశయానికి అడ్డుగా ఉన్న వెంట్రుకలను తొలగించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అన్వర్ తెలిపిన మేరకు.. 11 ఏళ్ల అమ్మాయి శరణీ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. పలు ఆసుపత్రులు తిరిగి చికిత్స తీసుకుంటున్నా.. నొప్పి మాత్రం తగ్గడం లేదు. దీంతో ఆ పాప తల్లిదండ్రులు తమ ఆసుపత్రికి రాగా.. తాను క్షుణ్ణంగా పరీక్షించి.పాప వ్యక్తిగత వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అప్పుడప్పుడు పాప వెంట్రుకలు నోట్లో పెట్టుకుని నమలటం చూశామని చెప్పడంతో.. పరీక్షలు నిర్వహించగా.. జీర్ణకోశంలో అడ్డుందని గుర్తించాము.. వెంటనే తమ సహచర వైద్యుడు డాక్టర్ ఆనంద్ గౌడ్ పాప తల్లిదండ్రులకు పరిస్థితి వివరించి ఆపరేషన్ చేశారు. పాప కడుపులో దాదాపు 25%ఎ% పొడవు 10%ఎ% వెడల్పు చొప్పున వెంట్రుకలు చుట్టుకుని ఆహారాన్ని లోనికి పోనీయకుండా.. అడ్డుగా ఉన్న వెంట్రుకలు తొలగించారు. ఇప్పుడు పాప ఆరోగ్యంగా ఉందని.. క్రమేపీ కోలుకుంటున్నట్లు వెల్లడించారు. వెంట్రుకలు తినటం అనేది ఒక జబ్బు.. దీనిని ట్రైకోఫేజియా (Trichophagia) అంటారని డాక్టర్ అన్వర్ తెలిపారు. మానసిక సమస్యల కారణంగా ఈ జబ్బు వస్తుందని ఆయన పేర్కొన్నారు. నెలల తరబడి కడుపులో వెంట్రుకలు పేరుకుపోవడాన్ని ట్రైకోబెజర్ అంటారని వివరించారు.

## ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ రెన్యువల్ సాధించిన మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల..

మధిర ఆర్సి, మార్చి 27. (జనంసాక్షి)
అన్ని అవరోధాలను అధిగొహించి ముందుకు వెళ్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐ ఎస్ ఓ రెన్యువల్ సాధించి మరొక మైలురాయిని అధిగ మించిందని ప్రిన్సిపల్ ఏ ఎల్ ఎం శాస్త్రి తెలిపారు. జిల్లాలోని ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ సాధించిన రెండవ కళాశాలగా మధిర డిగ్రీ కళాశాల నమోదై నదని ఆయన తెలిపారు. ఈ సర్టిఫికేషన్ కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు మరియు విద్యా సంబంధమైన అన్ని విషయాలను ఆడిట్ చేసిన తర్వాత అందజేయడం జరుగుతుందని ఈ సర్టిఫికేషన్ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను అనుసరించి హెచ్.వై.ఎం ప్రైవేట్ లిమిటెడ్ వారు అందజేసినట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియ చేశారు. కళాశాలకు ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ గుర్తింపు రావడం పట్ల కళాశాలకు మంచి గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి తెలిపారు. కళాశాలకు ఐ.ఎస్.ఓ గుర్తింపు రావడం పట్ల ప్రిన్సిపల్ శాస్త్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. డిగ్రీ కళాశాలకు చెందిన వైస్ ప్రిన్సిపల్ కె.రవికుమార్ ,అధ్యాపకులు డాక్టర్ ఎస్ ఇందిర డాక్టర్ సుజాత, డాక్టర్వీరన్న, ఎస్.కె అఫ్రోజ్, శ్రీనివాస రావు మరియు అధ్యాపకేతర బృందం హర్షం వ్యక్తం చేశారు.



## పోలింగ్ బూత్ లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్

మధిర ఆర్సి, మార్చి 27 (జనం సాక్షి)
ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో పోలింగ్ బూత్ ను బుధవారం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలింగ్ బూత్ లో ఓటర్లకు సౌకర్యాలు సక్రమంగాఉండాలన్నారు. పోలింగ్ బూత్ లో ఫ్యాన్లు, లైటింగ్ ఉండే విధంగా చూడాలని సూచించారు. ఓటింగ్ జరిగేటప్పుడు ఎటువంటి అవాంతరాలు కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ తో పాటు మధిర మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ శాస్త్రి పాల్గొన్నారు.

## విలేకరులపై కేసులు ఎత్తివేయాలి

ఖమ్మం ఆర్సి, మార్చ్ 27(జనంసాక్షి)
వార్త రాసిన విలేకరులపై కేసులు పెట్టడం తగదని ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక చైర్మన్ చైర్మన్ బానోతు బద్రునాయక్ , కన్వీనర్ షేక్ నజీమా , కో కన్వీనర్స్ ఉపేంద్ర బాయి , రవీంద్ర నాయక్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో జరిగే అవినీతిని అక్రమాలను వెలికితీయటమే కాకుండా సమాజహితం కోరి వార్తలు రాసే విలేకరులపై కేసులు పెట్టడం అనేది అప్రజా స్వామీకమని ఖండించారు. భావితరాల పౌరులుగా యువతను తీర్చిదిద్దే ఉపాధ్యాయులే తప్పుదారిన పడితే , ఆ విషయాన్ని పతికాముఖంగా స్పష్టం చేస్తే ... దానిని సరి చేసుకోవాల్సింది పోయి తిరిగి కేసులు పెట్టడం అమానుషమన్నారు. నిజ నిజాలు తెలుసుకోకుండా సాధారణంగా విలేకరులు వార్తలు రాయరని పేర్కొన్నారు. విలేకరులపై కేసులు పెట్టడాన్ని ప్రజాస్వామిక వాదులం తా తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ముగ్గురు ఉపాధ్యాయులను తప్పులు చేయ కుంటే జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేయరు కదా అంటూ ప్రశ్నించారు. కేవలం వచ్చిన వార్తల మీదే ఆధారపడకుండా సమగ్ర సమాచారం మేరకే జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ ముగ్గురు ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈ కేసును తప్పుదారి పట్టించేందుకు , కక్షగట్టి విలేకరులపై తప్పుడు ఫిర్యాదులతో కేసులు పెట్టించారని విమర్శించారు. వెంటనే ఇలాంటి కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



ఖమ్మం అర్బన్,మార్చి27(జనంసాక్షి)
బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ 2023-24 సంవత్సర లక్ష్యాన్ని ప్రభుత్వ సూచించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. లక్ష్యం సాధించని మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు.జిల్లాలో మొత్తం (223) సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో (152), ఐకెపి ఆధ్వర్యంలో (42) డిసిఎంఎస్ ఆధ్వర్యంలో (30) కేంద్రాలను ఏప్రిల్ 1వ తేదీన ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత కేంద్రాలలో మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్, గన్ని సంచులు, వేయింగ్ మిషన్, తదితర సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం సూచించిన తేమశాతం మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని, సంబంధిత అధికారులను సూచించారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, సహకార శాఖ, హార్టికల్చర్, సంబంధిత అధికారులు, బృందంగా ఏర్పడి కొనుగోలు చేయాలని అన్నారు.కొనుగోలు చేయుటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు,ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, డిఎం సివిల్ సప్లై శ్రీలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెట్ దరఖాస్తు ఫీజులు తగ్గించాలి

33 జిల్లా కేంద్రాల్లో టెట్టు పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

ఖమ్మం అర్బన్, మార్చి27(జనంసాక్షి): టెట్ దరఖాస్తు ఫీజు ని తగ్గించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తావని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు..స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శీలం వీరబాబు అధ్యక్షతన జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య నాయకులు మరియు టెట్ అభ్యర్థుల సమావేశంలో షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ టెట్టు దరఖాస్తు ఫీజులు పెంచడం ఈ ప్రభుత్వానికి సరైనది కాదు అని గత ప్రభుత్వం చేసిన తప్పులను మళ్ళీ ఈ ప్రభుత్వం చేయవద్దు అని బషీరుద్దీన్ అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడిందని దానికి తగిన మూల్యం చెల్లించిందని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం అధికారం రాకముందు యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను ఆశల మత్తులో ఉంచిందని, ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిన వ్యవహరిస్తుందని ఇది సరైనది కాదు మార్చుకోవాలని హితవు పలికారు. అనేక ఆశలతో నిరుద్యోగులు యువత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల విషయం మర్చిపోవద్దని ఆయన అన్నారు. ముఖ్యంగా నోటిఫికేషన్ల దరఖాస్తు ధరలు తగ్గిస్తామని ప్రకటించారని ఇప్పుడు పెంచడం ఏమిటి అని ప్రశ్నించారు. గతంలో టెట్ పరీక్షకు సంబంధించి 300 రూపాయలు ఉండేదని ఇప్పుడు దాన్ని ఒక పరీక్షకు ?1000 చేశారని రెండు పరీక్షలు కలిపి రూ 2000 అవుతుందని ఈ దరఖాస్తు ఫీజు కట్టడం నిరుద్యోగులకు భారంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం దరఖాస్తు ఫీజులు గత ప్రభుత్వం కంటే తగ్గించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని అని సందర్భంగా అన్నారు. తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు ఈ ప్రభుత్వా నా ఉద్యోగాలు కల్పిస్తుందని ఆశిస్తూ ఉన్నారని, నిరుద్యోగులు హాస్టల్స్ లో గ్రంథాలయాలలో, రూములు వద్దకు తీసుకొని చదువులు సాగిస్తున్నారని, ఒక పూట భోజనం చేసి రెండు పూటలు భోజనం చేయకుండా, పుస్తెలతాడు అభిమాని పిల్లలను చదివిస్తున్నారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. ఇట్లాంటి సందర్భంలో దరఖాస్తు ఫీజులు పెంచుకోవాలని నిరుద్యోగులు అనేక ఇబ్బందులకు గురి అవకాశం ఉందని ఆయన అన్నారు. దీంతోపాటుగా పెట్టు నిర్వహణ సెంటర్లు కూడా పెంచాలని ప్రతి జిల్లాకు కనీసం ఒక సెంటర్ ఇవ్వాలని 33 జిల్లాలకు 33 సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోని చోట రెండు సెంటర్లు ఇస్తే అభ్యర్థులకు ప్రయాణ ఖర్చులు మిగిలే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశారు.టెట్ అభ్యర్థులు డివైఎఫ్ఐ ఆఫీస్ కి వచ్చి వారిని కలిసినట్టు ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఫీజు తగ్గించకపోతే రాష్ట్రవ్యాప్తంగా టెట్ అభ్యర్థులను కలుపుకొని ఇతర వామపక్ష యువజన,విద్యార్థుల సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కూరపాటి శ్రీను, జక్కంపూడి కృష్ణ, సాయి రాజేష్, హుస్సేన్ రావు, రమణ, కళ్యాణి ,పద్మ, సుమతి, నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

